తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
24 నవంబర్ 2024
పేజీలు : 08
Follow :



# ఒంటి గంటైనా..ఒక్కరూ లేరు..!

## అస్తవ్యస్తంగా 'హుస్సేన్‌నగర్ అంగన్వాడి కేంద్రం'






### హాజరవ్వకుండానే..'హాజరు పట్టికలో నమోదు'..!

### జిల్లావ్యాప్తంగా అంగన్వాడీల పరిస్థితి అధ్వానం

### అంగన్వాడి కార్యకర్తకు షోకాష్ నోటీస్ జారీ..!

సంగారెడ్డి ప్రతినిధి, న్యాల్ కల్, నవంబర్ 23, (జనం సాక్షి)

గర్భిణీలు, బాలింతలు, మూడు సంవత్సరాల లోపు శిశువులకు పౌష్టిక ఆహారం అందిస్తూ.. ఆట, పాటలతో చిన్నారులను చిన్నతనంలోనే బడులను ఆకర్షించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ: కోట్లు వెచ్చించి నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ పలుచోట్ల అస్తవ్యస్తంగా మారింది. జిల్లా, తాలూకా, మండల అధికారుల మొక్కుబడి పర్యవేక్షణలతో పలు అంగన్వాడి కేంద్రాల నిర్వహణ ఇస్టారీతిగా, అస్తవ్యస్తంగా మారుతుంది. అందుకు నిదర్శనమే తెలంగాణ-కర్ణాటక సరిహద్దు, సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, హుస్సేన్ సాగర్ అంగన్వాడీ కేంద్రం.

**ఒంటి గంటైనా ఒక్కరూ లేరు..!**

మండలంలోని హుస్సేన్ నగర్ అంగన్వాడి కేంద్రంలో 10 మంది బాలురు, మరో 10 మంది బాలికలు, బాలింతలు, గర్భిణీలు 13 మంది కేంద్రంలో నమోదై ఉన్నారు. శనివారం మధ్యాహ్నం ఒంటి గంటైనా ఒక్కరు సైతం కేంద్రానికి హాజరు కాలేకపోయారు. 10లో..

---

## హద్నూర్ ఠాణకు తీరిన సిబ్బంది కొరత..!

### "జనం సాక్షి" కథనానికి స్పందన..!

### 14 మంది పోలీస్ సిబ్బందిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ..!

న్యాల్ కల్, నవంబర్ 23, (జనం సాక్షి) :

నవంబర్ 16న ప్రచూరించిన "హద్నూర్ ఠాణకు వేధిస్తున్న సిబ్బంది కొరత"..! "జనం సాక్షి" ప్రత్యేక కథనానికి జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించారు. శుక్రవారం జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు తాజాగా 14 గురు పోలీస్ సిబ్బందిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 10 గురు పురుష కానిస్టేబుళ్ళతో పాటు మరో నలుగురు మేర మహిళ కానిస్టేబుళ్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 10లో..




---

## నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో నవంబర్23 (జనంసాక్షి)**

ప్రతి వరి కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుభ్రం చేసుకోడానికి ఫ్యాన్‌లు ఉండాలని, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కోనుగోలు కేంద్రంలో రైతులకు కల్పించిన వసతులు పరిశీలించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో 40 కిలోలకు ఒక అర కిలో అదనంగా తూకం చేసి వరి బస్తాలు మిల్లులకు పంపిస్తే అక్కడ తూకం తక్కువ చేసి చూపుతున్నారని కలక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలక్టర్ లారి వెంట ఒక రైతును మిల్లుకు పంపించాలని రైతు సమక్షంలో తూకం చూసుకోవాలని సూచించారు. కారణం లేకుండా తూకం తక్కువ చూపడానికి వీలు లేదని ఆదేశించారు. డిపియం అరుణ, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు కలక్టర్ వెంట ఉన్నారు.

---

## వసతి గృహాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



### అదనపు రెవెన్యూ కలెక్టర్ బెన్ షాలం

**కృష్ణ, నవంబర్ 23 (జనం సాక్షి)**

మండలం హిందూపూర్ గ్రామ శివారులో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేసిన అదునపు రెవెన్యూ కలెక్టర్ బెన్ షాలం వంటశాల చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచాలని భోజనాశాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని లేనిచో చర్యలు ప్రత్యేక అధికారులు, తీసుకోవాలని అదునపు రెవెన్యూ కలెక్టర్ బెన్ షాలం తెలిపారు. ప్రతిరోజు వంటగది శుభ్రపరచాలని తెలిపారు. త్రాగునీరు వసతి గృహ, ఉపాధ్యాయులను, సందర్శించి దానికి పంపించాలని తెలిపారు. స్టోర్ రూమ్ వంట, ప్రారంభించేటప్పుడు వసతి గృహాలను ప్రధానోపాధ్యాయులు పరిశీలించాలన్నారు. విద్యార్థులకు వసతి గృహాలు విద్యార్థులు చేతుల్లో సబ్బుతో పరిశుభ్రం చేసుకునేలా పై అవగాహన పరచలన్నారు. అన్ని వసతి గృహాలు అన్ని పాఠశాలల్లో శుభ్రంగా ఉంచాలని తెలిపారు. 10లో..

---

## పైలెట్ ప్రాజెక్టు కింద మెదక్ జిల్లా ఎంపిక



### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 23 (జనం సాక్షి):

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పైలెట్ ప్రాజెక్టు క్రింద మెదక్ జిల్లాకు చోటు కల్పించబడిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం హవేలీ ఘన్పూర్ మండలం లింగసాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మండ్ల సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద మెదక్, నిజామాబాద్, మహబూబ్ నగర్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఎంపిక కాబడినట్టు కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద మన మెదక్ జిల్లాకు చోటు దక్కడ అభినందనీయమని, 10లో



## విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**నారాయణఖేడ్: నవంబర్ 23 (జనం సాక్షి)**

విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన నారాయణఖేడ్ మండలంలో జగనాథ్పూర్‌లో చోటుచేసుకుంది. గ్రామస్తులు కుటుంబస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉంది. నారాయణఖేడ్ మండలం జగనాథ్పూర్ గ్రామానికి చెందిన నాట్కరి అనుశమ్మ ఇంట్లో ఎవరు లేని సమయంలో విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. ఎవరు ఇంట్లో లేని సమయంలో ప్రాణమాపాయం తప్పింది. ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో గ్రామస్తులు మంటలు ఆరుపారు. ఇంట్లో జొన్నలు, బియ్యం నిత్యవసర వస్తువులు బట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అనుసమ్మ రోజు కూలి పని చేసేవారని ఒక్కడితో దొక్కాడని బతుకు జీవితం ఎలాంటి ఆధారం లేకపోవడంతో ఇల్లు కాలిపోవడంతో ప్రభుత్వం అనుషమ్మకు ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీ అందజేసిన ఎంపీ

**నాగల్గిద్ద నవంబర్ 23 (జనంసాక్షి)**

సిర్గాపూర్ మండల్ పెద్ద ముబారక్ పూర్ గ్రామానికి చెందిన మొండి రాములు కూతురు మొండి భవాని కిడ్నీ వాపు రావడంతో అత్యవసర చికిత్స నిమిత్తం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ ఆదేశాల మేరకు సీఎం సహాయనిధి నుండి మంజూరైనా 1.లక్షల ఎల్‌ఓసి చెక్కును ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, మాజీ మంత్రి చంద్రశేఖర్, యువనేత సాగర్ షెట్కార్ బాధితుడి కుటుంబ బంధువులకు ఈ చెక్కు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పేదల పాలిట సీఎం సహాయనిధి ఫండ్ ఒక వరం లాంటిదని తెలిపారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 23(జనం సాక్షి )**

కొండాపూర్, సంగారెడ్డి పట్టణం ,సంగారెడ్డి మండలానికి చెందిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. శనివారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మూడు మండలాలకు చెందిన 53 మంది లబ్దిదారులకు రూ. 1768500 చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కసాల బుచ్చిరెడ్డి, జైపాల్ రెడ్డి, విజేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు విఠల్, పాండు, చక్రపాణి, నర్సింలు, జీవ శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 30న తలపెట్టిన ప్రజా సంకల్ప దీక్షకు తరలిరండి

### రాజకీయ వ్యవహారాల కమిటీ సమన్వయకర్త ఆగం రెడ్డి

**చేర్యాల నవంబర్ 23 (జనంసాక్షి) :**

ఈనెల 30న తలపెట్టిన ప్రజా సంకల్ప దీక్షకు పట్టణం నుండి పెద్ద సంఖ్యలో తరలిరావాలని జేఏసీ రాజకీయ వ్యవహారాల సంప్రదింపుల కమిటీ సమన్వయకర్త పుర్మ ఆగంరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడుతూ.. పట్టణ పరిధిలోని జేఏసీ భాగస్వామ్య పక్షాల ప్రతినిధులు నాయకులు బాధ్యతలు తీసుకొని వార్డులోని ప్రతీ ఇంటి నుండి తరలివచ్చి చేర్యాల ప్రజల ఆకాంక్షను తెలియజేయడంలో తన వంతు పాత్ర పోషించాలని కోరారు. ఈ సందర్భంలో పట్టణ పరిధిలోని అన్ని కులాల పెద్దలకు సంఘాల నాయకులకు ఒక బాధ్యతగా భావించి తరలించడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్‌తో పాటు అందె బీరయ్య, ఒగ్గు రాజు, మంచాల చిరంజీవులు, చెవిటి లింగం, ముస్తాల తార యదగిరి, తడక లింగమూర్తి, వంగ కృష్ణారెడ్డి, దాసరి శ్రీకాంత్, సనవాల ప్రసాద్, వంగపల్లి శ్రీనివాస్, అంబాల రాముగౌడ్, పచ్చిమడ్ల వెంకటయ్య, బండి శ్రీనివాస్, మిట్టపల్లి నర్సిరెడ్డి,భుమిగారి మధుకర్, తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా దుర్గామాత వార్షికోత్సవ సంబరాలు

**బోనాల ఉత్సవాలలో భారీగా పాల్గొన్న మహిళలు**

**ఉత్సవాలకు వేల సంఖ్యలో హాజరైన భక్తులు**

**నిజాంపేట్ నవంబర్ 23 (జనం సాక్షి)**

నిజాంపేట్ మండల లోని బల్యం చెల్కం తాండ గ్రామ పంచాయతీ పరిధిలో గల శ్రీ విశ్వ పాలిని జ్వాలాముఖి శ్రీ సేవాలాల్ మహారాజ్ మహ మందిరంలో ని దుర్గామాత 12 వ వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం పార్వతీ పరమేశ్వరుల కు కళ్యాణ మహోత్సవం, కుంకుమార్చన, దుర్గామాతకు బోనాలు, సాయంత్రం దీపోత్సవం, పల్లకి సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలకుమండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలే కాకుండా నారాయణఖేడ్ నియోజక వర్గంలోని భక్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్త మండలి మూడ్ లలిత కిషన్ మాట్లాడుతూ 1008 కుండలతో అమ్మవారికి భక్తులు వారి వారి కోరికల మేరకు అమ్మవారిని అభిషేకం చేయించారన్నారు. ఈ కొండలలో మామిడాకులు ఆవు పేడ కుడపై కంకణం కట్టి కుంకుమ పసుపు వేసి అమ్మ వారికి అభిషేకం నిర్వహించి ముక్కులు తీసుకోవడం జరిగింద న్నారు. అమ్మవారికి అలంకరణ చేసి హారతితో పాటు నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగిందని ఆలయ ధర్మకర్త మండలి మూడ్ లలిత కిషన్ అన్నారు.





## అధ్యక్షుడు..అబ్బాస్‌కు అభినందనలు

**న్యాల్ కల్, నవంబర్ 23, (జనం సాక్షి) :**

జాతీయ ఉపాధి హామీ పథకం క్షేత్రస్థాయి సంఘం (ఫీల్డ్ అసిస్టెంట్లు) మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అబ్బాస్ కు అభినందనలు తెలిపారు. శనివారం ఉదయం బసంతపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ శ్రేణులు జగన్నాథ్ స్వామి, అడివిరెడ్డి, మోహన్, తదితరులు అబ్బాస్ అలీని అభినందిస్తూ సన్మానించారు.




## సిఈఐఆర్ అప్లికేషన్‌తో పోయిన ఫోన్లు గుర్తింపు

### సిఐ మహేష్ గౌడ్

**సదాశివపేట నవంబర్ 23(జనం సాక్షి)**

పోగొట్టుకున్న ,దొంగిలించబడిన ఫోన్లను సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా సులభంగా గుర్తించవచ్చని సీఐ మహేష్ గౌడ్ తెలిపారు. పట్టణ పరిధిలో ఫోన్లు పోగొట్టుకున్న వారికి సిఈఐఆర్ ద్వారా శుక్రవారం పోలీస్ స్టేషన్ లో సుమారు రెండు లక్షల విలువైన 14 ఫోన్ల రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు సిఐ తెలిపారు. సిఈఐఆర్ ద్వారా వెబ్ సైట్ లో ఫోను కు సంబంధించి పూర్తి వివరాలను నమోదు చేస్తే పోగొట్టుకున్న ఫోన్లను గుర్తించవచ్చు అని తెలిపారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**కొమురవెల్లి (జనం సాక్షి)**

మండలంలోని మర్రిముచ్చల గ్రామంలో తాటిచెట్టుపై నుంచి జారిపడి ఓ గీతా కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. మర్రిముచ్చల గ్రామానికి చెందిన పుల్లం నర్సింలు గౌడ్ 58 గీత కార్మికుడు గురువారం రోజు వారిగా వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కి కిందికి దిగుతున్న క్రమంలో ఒకసారిగా చేయి జారీ కిందికి జారిపడ్డాడు. కింది భాగంలో ఉన్న తాటి చెట్టు ముద్దును గుద్దుకొని తీవ్ర గాయాల పాలయ్యాడు. కాళ్లు చేతులు పొట్ట భాగం గాయాలు కాగా అది గమనించిన తోటి గీత కార్మికులు హుటా హుటిన సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ గీత కార్మికుడు ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు రోజుల పాటు చికిత్స పొంది ఇంటికి తిరిగి తీసుకుని వచ్చారు. గాయపడ్డ గీత కార్మికునికి ప్రభుత్వం తరఫున నుండి వవచ్చే ఎక్స్ గ్రేష్య రూపాయలు అందజేయాలని కొమురవెల్లి మండలం కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి రాజు గౌడ్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు తురాయి నవీన్ ప్రధాన కార్యదర్శి ఘనమైన నర్సిములు గౌడ్, యూత్ అధ్యక్షులు కొయ్యడ నరేష్ గౌడ్, మండల నాయకులు ముత్యం కర్ణాకర్ గౌడ్, బత్తిని నరసింహులు గౌడ్, ముత్యం శేఖర్ గౌడ్, మర్రిముచ్చల గౌడ, సంఘం అధ్యక్షుడు శిఖ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు శిఖ బాలయ్య గౌడ్ శిఖ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈఓ స్వప్న

**హత్నూర, నవంబర్ 23 (జనం సాక్షి)**

ఇంటి పరిసరాల్లో దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈఓ స్వప్న అన్నారు.మండలంలోని లక్మా తాండాలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమ కాటు ద్వారా డెంగ్యూ,మలేరియా లాంటి విష వ్యాధులు వ్యాప్తి చెందుతాయని ఆమె చెప్పారు. ఎక్కువ రోజులు నిల్వ ఉన్న స్థావరాల్లో దోమలు వృద్ధి చెందుతాయని ఆమె అన్నారు.ఇంట్లో నీటిని నిల్వ చేసుకునే పాత్రలను ఎప్పటికప్పుడు శు భ్రపరుచుకోవాలని సూచించారు. ఇంటిపరిసరాల్లో నీటి గుంతలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలను సందర్శించి పచ్చదనం పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం తాండాలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తీరును పరిశీలించారు.కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్మెంట్‌ను విడుదల చేయాలి

- స్కాలర్షిప్స్ ప్రభుత్వం పెటే భిక్ష కాదు విద్యార్థుల హక్కు
- పేద విద్యార్థులకు న్యాయం చేయాలి
- ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్

మఖ్తల్ నవంబర్ 23 (జనంసాక్షి)

ఎబివిపి మఖ్తల్ శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 7800 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలనీ మఖ్తల్ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర నాయకులు వినయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కలశాలలకు రావాల్సిన ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు దాదాపు 7800కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. దీని కారణంగా వివిధ కళాశాలల్లో చదువుతున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులకు గురి



కావడం జరుగుతుంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది విద్యార్థులు విద్య కు దూరం కావాల్సిన పరిస్థితి మరోవైపు తెలంగాణలో నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కనీసం మద్య శాఖకు మంత్రి ఉన్నాడు కానీ – విద్యా శాఖకు మంత్రి లేకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి కి విద్యారంగం మీద ఉన్న చిత్త శుద్ధి అర్థం అవుతుందన్నారు. ఈ ప్రభుత్వంతో విద్యార్థులకు ఎలాంటి న్యాయం జరగడం లేదు. స్కాలర్షిప్‌లు రాని కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్ళాలి అంటే సర్టిఫికేట్ అవసరం కానీ కళాశాల యాజమాన్యం ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికేట్ ఇస్తామని విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ప్రవేటు యాజమాన్యం రోడ్డెక్కి ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు. అయిన ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికీ సోయి లేకుండా పోయింది. కాబట్టి విద్యార్థులకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎబివిపి డిమాండ్ చేస్తుందన్నారు. లేని పక్షంలో విద్యార్థుల పక్షాన తప్పకుండా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని అలాగే పెండింగ్ లో ఉన్న 7800 కోట్లు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయకపోతే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వంశి, సందీప్, నిహాల్, కళాశాల అధ్యక్షులు నరహరి, ఉపాధ్యక్షులు నవీన్, నాని, గౌతమ్, చందు, పరుశురాం, గోపాల్ ,లక్ష్మణ్, నరేష్, ఆనంద్,రవి పాల్గొన్నారు.



## 25న భగవద్గీత కంఠస్థ పోటీలు

మఖ్తల్ నవంబర్ 23 (జనంసాక్షి)

మక్తల్ పట్టణంలోని శ్రీ సత్యసాయి మందిరంలో ఈ నెల 25వ తేదీ సోమవారం గీతా జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 5 స్థాయిలలో భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించబడునని విశ్వహిందూ పరిషత్, భజరంగ దళ్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్, మాగనూరు, కృష్ణ మండలాలకు సంబంధించిన వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, కళాశాల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చొన్నారు. ప్రతి పాఠశాల, కళాశాల నుండి ప్రతి స్థాయిలో ఇద్దరు విద్యార్థులు మాత్రమే పాల్గొనవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షుడు కే.సత్యనారాయణ గౌడ్, బజరంగ్ దళ్ ప్రఖండ సహాసం యోజక్ బి.రాహుల్ రావు, బజరంగ్దళ్ పట్టణ ప్రముఖ మూర్తి, మలయాళ స్వామి భక్త బృందం కొలిమి రాములు, నాగప్ప, ముష్టిపల్లి నాగప్ప, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శిగా వెంకటరమణ

కల్వకుర్తి రూరల్ నవంబర్ 23 (జనంసాక్షి):

గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శిగా కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో శనివారం ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఎన్నుకోవడంతో పాటు తనను జిల్లా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా జిల్లా ప్రధానకార్యదర్శిగా ఎన్నుకున్నట్లు వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుట కోసం కృషి చేస్తానని అన్నారు. కల్వకుర్తి మండలంలోని మార్చాల జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న వెంకటరమణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శిగా ఎన్నికవడం పట్ల ఉపాధ్యాయులతో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయిరెడ్డి బలవన్మరణం బాధాకరం

- సాయిరెడ్డి మృతిపై దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి
- కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కల్వకుర్తి రూరల్ నవంబర్ 23(జనంసాక్షి):

అచ్చంపేట నియోజకవర్గం సీఎం రేవంత్ రెడ్డి స్వంత గ్రామ కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పాముకుంట్ల సాయిరెడ్డి బలవన్మరణానికి పాల్పడడం చాలా బాధాకరమని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఆయన కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ సర్పంచ్ పాముకుంట్ల సాయిరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పాముకుంట్ల సాయిరెడ్డి సూసైడ్ నోట్ రాసి బలవన్మరణానికి పాల్పడడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుల పేర్లు మృతుడు సాయిరెడ్డి తానే తన మరణ వాంగ్మూలంలో స్వయంగా రాశాడు కాబట్టి వెంటనే



పోలీసులు సంపూర్ణ దర్యాప్తు నిర్వహించి ఆత్మహత్య గల కారణాలను తెలుసుకొని దోషులను చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,మాజీ చైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్ సూర్యప్రకాష్ రావు, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ బావండ్ల మధు, ప్రధానకార్యదర్శి నక్క ప్రదీప్,మండల ప్రధానకార్యదర్శి డొక్క లింగం, యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టిపు కిషోర్,నాయకులు గోకమల్ల రాజు, బాలరాజు, దారమోని గణేష్‌లతో పాటు మృతుని కుటుంబ సభ్యులు ఉన్నారు.



## మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి కూటమి విజయ ఢంకా

### కల్వకుర్తిలో బిజెపి శ్రేణుల సంబరాలు

కల్వకుర్తి రూరల్ నవంబర్ 23 (జనంసాక్షి):

మహారాష్ట్ర రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన ఎన్నికల ఫలితాలను ఎన్నికల కమీషన్ శనివారం వెలువడించింది. ఎన్నికల ఫలితాల్లో బిజెపి కూటమి పార్టీలు విజయ ఢంకా మోగించడంతో కల్వకుర్తి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బోడ నర్సింహ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు బోడ నర్సింహ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోదీ ప్రజాసంక్షేమ,సుస్థిర పాలన కొనసాగిస్తున్నందునే ఎక్కడ ఎన్నికలు జరిగిన బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు.దేశ వ్యాప్తంగా విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ కూటమి పార్టీల మాటలు నమ్మి ప్రజలు ఓటు వేసే పరిస్థితిలో లేరని అన్నారు. మహారాష్ట్రలో మరోసారి బిజెపి కూటమిని రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టి భారీ ఆధిక్యంతో ఎమ్మెల్యేలను గెలిపించడం పట్ల మరాఠా ప్రజలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, బీసీ మోర్చ ఉపాధ్యక్షుడు పాలకుర్ల రవిగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గంగాధర్, నాయకులు వివేకానంద్, నరేష్ గౌడ్, బావిదేవ్, శ్రీధర్, అరవింద్ రెడ్డి, శ్రీనుగౌడ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్

మఖ్తల్ నవంబర్ 23 (జనంసాక్షి)

కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని అన్నారు. తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదాలు జరిగి చనిపోతున్నారు. అయినా బతుకుదెరువు కోసం వృత్తి ప్రమాదమైనప్పటికీ చేస్తున్నారని ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణ సేఫ్టీ కిట్టులను కల్లుగీత వృత్తి చేసే వారందరికీ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి రూ 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పొరేషన్ ను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో గౌడ సంఘం నాయకులు వెంకప్ప గౌడ్, నారాయణ గౌడ్, సురేందర్ గౌడ్, రవి గౌడ్, నరసింహ గౌడ్, రాము గౌడ్ పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

తహశీల్దార్ సురేష్

మాగనూర్ నవంబర్23 (జనం సాక్షి):

అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని మండల తహశీల్దార్ సురేష్ తెలిపారు. శనివారం మండలంలోని పలు పోలింగ్ బూత్ లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్‌లలో ఉదయం 10.00గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఓటర్ నమోదు కార్యక్రమం జరుగుతుందనారు. ఓటర్ జాబితాలోని మీ ఓటర్ ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే సరి చేసుకోవాలనీ తెలిపారు.మాగనూర్ గ్రామంలోని 64, 65, 66, 67 పోలింగ్ బూత్‌లను సందర్శించి అర్హులైన వారికి ఓటు హక్కు కలిపంచాలని బిఎల్ఓలను ఆదేశించారు.



## గంజాయి సాగు చేసిన వ్యక్తికి ఐదేళ్లు జైలు శిక్ష

### రూ. 25,000 జరిమానా

**మునిపల్లి,నవంబర్ 23(జనం సాక్షి):**
తన వ్యవసాయ పొలంలో గంజాయి మొక్కలు సాగు చేసిన వ్యక్తికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.25000 జరిమానా విధిస్తూ ఫస్ట్ క్లాస్ జిల్లా అడిషనల్ న్యాయమూర్తి జయంతి తీర్పునిచ్చారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లోనికలాన్ గ్రామంలో మంగలి వెంకటేశం గంజాయి సాగు చేశాడు. 2018 నవంబర్ 6న ఎక్సైజ్ సీఐ మధుబాబు తమ సిబ్బందితో దాడి చేసి 36 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సాగు చేసిన వ్యక్తిపై నమోదు చేసిన కేసుపై శనివారం నాడు విచారణ జరిపి సంగారెడ్డి జిల్లా ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ న్యాయమూర్తి జయంతి గంజాయి సాగు చేసిన వెంకటేశంకు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.25000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.



## జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్‌కు మక్తల్ విద్యార్థులు

**మఖ్తల్ నవంబర్ 23 (జనంసాక్షి)**
ఈనెల 20 వ తేదీన వరంగల్ జిల్లాలో జరిగిన అండర్ 17 స్కూల్ గేమ్స్ లో మక్తల్ ఈనాడు లక్ష్య అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు మూడు గోల్డ్ మెడల్స్, ఒకటి సిల్వర్ మెడల్, ఒకటి బ్రౌంజ్ మెడల్ సాధించి ఈనెల 26 నుండి ఉత్తరప్రదేశ్ లక్నోలో జరిగే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలో పాల్గొంటారని కోచింగ్ సెంటర్ నిర్వాహకులు జగదీష్ తెలియజేశారు. ఈ సందర్బంగా పతకాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వారి నివాసంలో శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన మక్తల్ పట్టణం నుండి అథ్లెటిక్స్ విభాగంలో జాతీయ స్థాయి కి వెళ్లడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి క్రీడాకారులను వెలికి తీసి తీర్చి దిద్దుతున్న కోచ్ జగదీష్ ను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ, వారికీ సహకరిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ రేవతికి, పిఈటి రమణమ్మకి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కోళ్ల వెంకటేష్, ప్రిన్సిపాల్ రేవతి, పిఈటి రమణమ్మ, కోచ్ జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



## మాగనూర్‌లో అలెర్ట్ అయిన అధికారులు

**మాగనూర్ నవంబర్ 23 (జనం సాక్షి):**
రాష్ట్ర వ్యాప్తంగా సంచలన సృష్టించిన మాగనూర్ పాఠశాల ఫుడ్ పాయిజన్ సంఘటనతో అధికారులు అప్రమత్తం అయ్యారు. శనివారం ఉదయమే జిల్లా అదనపు కలెక్టర్ బేన్ శాలం మండలంలోని కేజీబివి పాఠశాల,ఎస్సీ హాస్టల్ ను సందర్శించి భోజన వంటలను పరిశీలించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మరుగు దొడ్ల వల్ల విపరీతమైన దుర్వాసన వస్తున్నదని, మిషన్ భగీరథ నీరు రావడం లేదని మినరల్ వాటర్ వసతి కల్పించాలని విద్యార్థులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే పరీక్షలు సమీపిస్తున్న వేళ చీటికి మాటికి ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తున్నందున ఇబ్బందీ కలుగుతుందని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. కస్తూర్బా పాఠశాలలో సమయ పాలన పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించని ఎంఐఎఫ్ స్వప్నకి మెమో జారీ చేశారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

**మానవపాడు, నవంబర్ 23 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ చౌరస్తాలోని ఆర్ కిషోర్ కార్యాలయంలోని శనివారం అలంపూర్ నియోజకవర్గం, బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు ఆర్.కిషోర్ ఆధ్వర్యంలో మాజీ ఐపీఎస్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్.కిషోర్ కేక్ కట్ చేసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు ఒకరికొకరు కేక్ తినిపించుకు



న్నారు. ఆర్.కిషోర్ మాట్లాడుతూ.. మాజీ ఐపీఎస్ ప్రవీణ్ కుమార్ కి అలంపూర్ నియోజకవర్గ ప్రజల తరపున హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ రాజకీయ జీవితంలో మీరు ఇంకా ఎన్నో పదవులు అలంకరించాలని.. ఇలాగే ప్రజా జీవితంలో నిరంతరం కొనసాగాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, వెంకట్రాములు, విజయ్, కనకం బాబు ,మహేష్, భీమవరం మాజీ ఎంపీటీసీ రఘురాం, అలంపూర్ రమేష్, వడ్డేపల్లి జలంధర్, మహేశ్వరి, సునీల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కిషోర్ అన్న యువ సైన్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాను విజయవంతం చేయండి

**మక్తల్ నవంబర్ 23 (జనంసాక్షి)**
ఉట్కూరు మండలం పగిడిమర్రి గ్రామంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఎల్కోటి చెన్నప్ప ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికులకు 12 వేల జీవనభృతిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులకు కరపత్రాలు సమావేశాలు సభలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వల్లంపల్లి, ఓబులాపూర్, అమీన్పూర్ గ్రామాల్లో నేరుగా కార్మికులతో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పగిడిమర్రి వ్యవసాయ కూలీలతో మాట్లాడు తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు జీవన మృతిని 12వేల రూపాయ లను ఇవ్వాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ లను హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28 వ తేదీన ఉట్కూర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కా ర్యాలయం ముందు నిర్వహించే ధర్నాను జయ ప్రదం చేయాలని కోరారు. ఈ ప్రచార కార్య క్రమంలో మండల సహకార



దర్శి ఓబులా పూర్ హనుమంతు, పగిడిమర్రి అంజప్ప, వల్లంపల్లి హనుమంతు, రాజు, రాము, మహాదేవులు పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్

**సదాశివపేట నవంబర్ 23(జనం సాక్షి).**
మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ చౌక్, ఆరో వార్డు సిద్దాపూర్ కాలనీలో ఏర్పాటు చేసిన సెంట్రల్ హైమాస్ట్ లైట్లను మున్సిపల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్ స్థానిక నాయకులతో



కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు నిధులతో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగిందని, హైమాక్స్ లైటింగ్ ఏర్పాటుకు కృషిచేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు వార్డ్ ప్రజల తరుపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఇంద్ర మోహన్ గౌడ్, ఆకుల శివ, చౌదరి ప్రకాష్, శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, శతాని శ్రీశైలం, మోబిన్, నాగుల విజయ్ కుమార్, కొత్త గొల్ల సోము,నాసిర్,సత్యనారాయణ,సత్యం గౌడ్, బరాడి శివ పాల్గొన్నారు.



## కేతకీలో అదనపు కలెక్టర్ పూజలు

**ఝరాసంగం, నవంబర్ 23(జనం సాక్షి):**
దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో శనివారం జిల్లా అదనపు కలెక్టర్ మాధురి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి వేదామంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య పూర్ణా కుంభంతో స్వాగతం పలికారు. స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ అధికారులు శాలువ, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తిరుమల రావు, ఆర్ఐ రామారావు, తదితరులు ఉన్నారు.

## దేశంలో ప్రభుత్వ గురుకుల పాఠశాలకు గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్:ఆర్ఎస్‌పి ఫౌండేషన్ సభ్యులు తోలు రామకృష్ణ

**వీపనగండ్ల, నవంబర్ 23 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలోని వివిధ అంగన్వాడి కేంద్రంలో, హరిజన వాడ ప్రాథమిక పాఠశాలలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆర్.ఎస్.పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫలహారాలు, నీళ్ల బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు తోలు రామకృష్ణ, మీసాల రాజశేఖర్ మాట్లాడుతూ..దేశంలోనే తెలంగాణ గురుకుల పాఠశాలలకు గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కొనియాడారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఎలాంటి సౌకర్యాలు లేని సమయంలో కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాణ్యమైన విద్య ప్రాధాన్యత, భోజనం వసతి, పరిశుభ్రత, క్రీడా సమయం లాంటి వాటికి ప్రాధాన్యత ఇస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దారు అని తెలిపారు. ఆర్.ఎస్.పి ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాల విద్యార్థులు విదేశాలలో ఉన్నత చదువులు చదువుతూ, ఎవరెస్టు శిఖరాన్ని సైతం అధిరోహించాలని వారు తెలిపారు. సామాన్య కుటుంబంలో జన్మించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు నిరుపేద, మధ్యతరగతి విద్యార్థుల,తల్లిదండ్రుల బాధలు తెలిసిన వ్యక్తి అని అందుకే నాణ్యమైన విద్యను ప్రణాళిక



ప్రకారం అందించి విద్యార్థుల భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దిన వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు సువర్ణ, సుగుణ బాయ్, మహేశ్వరి దయ్యపు రవివర్మ, విష్ణు, దయ్యపు చింటూ, గడ్డమీది ఎల్లేష్ పాల్గొన్నారు.

# ఎస్సీ గురుకుల బాలికల పాఠశాలను మండల కేంద్రానికి తరలించాలి

## ప్రజా సంఘాల రాజకీయ పార్టీ నాయకులు

**వీపనగండ్ల నవంబర్ 23 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలో గతంలో ఉన్న ఎస్సీ గురుకుల బాలికల పాఠశాలను సరియైన వసతులు లేని భవనం కారణంతో అధికారులు కొత్తకోట పట్టణానికి తరలించడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం, వివిధ ప్రజా సంఘాల రాజకీయ పార్టీల సభ్యులు గురుకుల పాఠశాలను వీపనగండ్ల మండల కేంద్రానికి మరల తీసుకురావాలని గత కొన్ని నెలలుగా అధికారులను రాజకీయ నాయకులను, ప్రజా సంఘాలను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు మరియు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావుకు అంబేద్కర్



యువజన సంఘం ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలను మండల కేంద్రానికి తిరిగి తీసుకురావాలని వినతి పత్రం సమర్పించారు. స్పందించిన మంత్రి వెంటనే అధికారులతో మాట్లాడి పాఠశాలకు సరియైన భవనాన్ని మండల కేంద్రంలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు శనివారం అధికారులు జిల్లా బాలుర ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల భవనం,గోదాం పలు భవనాలను ఇన్చార్జి తహసిల్దార్ కృష్ణమూర్తి, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిరాం, ఆర్ ఐ కురుమూర్తి పరిశీలించారు. పరిశీలించిన భవన నివేదిక ను అధికారులకు పంపిస్తామని తెలిపారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తే పాఠశాలను తరలించడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని ప్రధానోపాధ్యాయులు ప్రజా సంఘాలతో తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గడ్డల రాముడు, సిపిఎం పార్టీ నాయకులు సి. హెచ్. వెంకటయ్య, జక్కుల ఆశన్న, రామకృష్ణ, ఆది, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మీసాల నాగరాజు, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పరశు రాము మాదిగ, విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, శేఖర్, శేఖర్ రెడ్డి, వడ్ల శ్రీనివాస్, సర్వా రెడ్డి, నాగయ్య, తోలు రాము మరియు తదితరులు పాల్గొన్నారు.

# సింహ గర్జన సభలో పాల్గొని మాలల ఐక్యత చాటాలి

## మాల ఉద్యోగ సంఘాల నాయకుడు జెట్టి వెంకటస్వామి

**వీపనగండ్ల, నవంబర్ 23 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలో హలో మాల చలో హైదరాబాద్ గోడ పత్రికను మహనీయుల విగ్రహాల దగ్గర మాల ఉద్యోగ సంఘాల నాయకుడు జెట్టి వెంకటస్వామి, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి వనపర్తి జిల్లా కన్వీనర్ మద్దిలేటి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..డిసెంబర్ 1న నిర్వహిస్తున్న మాలల సింహ గర్జన విజయవంతం చెయ్యాలి అన్నారు. ఈ రాష్టంలో మాలల జనాభా తక్కువ ఉంది మాలల ఐక్యత లేదని చెడు ప్రచారం చేస్తున్న, మాలలకు హక్కులు దక్కకుండా చేసి అణిచివేయాలని చూస్తున్నారు అని ఇది మన మాలల ఉనికికి ప్రమాదం వాటిల్లుతుందని అందుకే మాల సోదరులు డిసెంబర్ 1న నిర్వహించబోయే మాలల సింహ గర్జనలో పాల్గొనాలని, ఐక్యత చాటాలని అన్నారు. ప్రతి గ్రామం నుండి, ప్రతి కుటుంబం నుండి పెద్ద ఎత్తున మాల కమ్యూనిటీ సోదరులు మాలల సింహగర్జనకు తమ సొంత ఖర్చులతో తరలివచ్చి విజయవంతం చేయాలని అని కోరారు. అనంతరం వీపనగండ్ల మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా మోజర్ల రామేశ్వరరావు సంపత్ రావు పల్లి మాజీ సర్పంచ్, కో కన్వీనర్‌గా బిజ్జ విజయ్ పుల్గర్ చర్ల, కోఆర్డినేటర్లుగా బిజ్జ నరేష్, నాగముని, బక్కి చిన్న కృష్ణ, గంగన్న, వీరయ్య, శ్రీనివాసులను ఎన్నుకున్నారు.

# 25న రవీంద్రభారతి వేదికగా బీసీల సమరభేరి సదస్సు

## బీసీ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి అంబటి అంజయ్య

**చేర్యాల నవంబర్ 23 (జనంసాక్షి) :**

జనగణనలో కులగణన చేపట్టాలని, పార్లమెంట్‌లో బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ 25న రవీంద్రభారతి వేదికగా బీసీల సమరభేరి సదస్సు నిర్వహించనున్నట్లు బీసీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి అంబటి అంజయ్య గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేరోజులో బిల్లు పెట్టి ఆగమేఘాలపై 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించిన



బీజేపీ సర్కారు. బీసీలు ఏండ్లుగా పోరాడుతున్నా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. బీసీల కోసం కేంద్రస్థాయిలో ఒక పథకాన్ని కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. చట్టసభల్లో, ఉద్యోగ ప్రమోషన్లలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, క్రీమీలేయర్‌ను తొలగించాలని, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమరభేరి సదస్సుకు బీసీలు, కులసంఘాల ప్రతినిధులు భారీగా తరలిరావాలని ఆయన కోరారు. వారి వెంట బీసీ నాయకులు గీస యాదగిరి, నరహరి, తుమ్మలపల్లి సంతోష్, అల్లం రమేష్, బండి రాజు, సిరుమల్ల మల్లికార్జున్, బండి శ్రీనివాస్ గౌడ్, కర్రె నర్సింహులు, అంబాల శ్రీనివాస్, జమాల్ పుర్ వెంకటేష్, బీసీ విద్యార్థి నాయకులు పంతం రాజేష్, బూస రాజు అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# 30న తలపెట్టిన ప్రజా సంకల్ప దీక్షకు తరలిరండి

## జేఏసీ సంప్రదింపుల వ్యవహారాల కమిటీ సమన్వయకర్త ఆగంరెడ్డి



**చేర్యాల నవంబర్ 23 (జనంసాక్షి) :**

ఈనెల 30న తలపెట్టిన ప్రజా సంకల్ప దీక్షకు పట్టణం నుండి పెద్ద సంఖ్యలో తరలిరావాలని జేఏసీ రాజకీయ వ్యవహారాల సంప్రదింపుల కమిటీ సమన్వయకర్త పుర్మ ఆగం రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంకు ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడుతూ.. పట్టణ పరిధిలోని జేఏసీ భాగస్వామ్య పక్షాల ప్రతినిధులు నాయకులు బాధ్యతలు తీసుకొని వార్డులోని ప్రతీ ఇంటి నుండి తరలివచ్చి చేర్యాల ప్రజల ఆకాంక్షను తెలియజేయడంలో తన వంతు పాత్ర పోషించాలని కోరారు. ఈ సందర్భంలో పట్టణ పరిధిలోని అన్ని కులాల పెద్దలకు సంఘాల నాయకులకు ఒక బాధ్యతగా భావించి తరలించడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ తో పాటు అందే బీరయ్య, ఒగ్గు రాజు, మంచాల చిరంజీవులు, చెవిటి లింగం, ముస్త్యాల తార యదగిరి, తడక లింగమూర్తి, వంగ కృష్ణారెడ్డి, దాసరి శ్రీకాంత్, సనవాల ప్రసాద్, వంగపల్లి శ్రీనివాస్, అంబాల రాముగౌడ్, పచ్చిమడ్ల వెంకటయ్య, బండి శ్రీనివాస్, మిట్టపల్లి నర్సిరెడ్డి,భుమిగారి మధూకర్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రవాసుల ప్రయోజనార్థం కోసమే ప్రజావాణి

**అచ్చంపేట నవంబర్ 24 (జనం సాక్షి):**

గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన 'ప్రవాసీ ప్రజావాణి' ప్రత్యేక కౌంటర్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమని.. నల్లమల ప్రాంతంలోని ప్రవాసుల కుటుంబీకులు సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ బొజ్జ అమరేందర్ రెడ్డి కోరారు. హైదరాబాద్ బేగంపేటలోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ వద్ద తాము ఫిర్యాదులను స్వీకరిస్తున్నామన్నారు. ప్రభుత్వం వారంలో రెండుసార్లు 'ప్రజా వాణి' ఏర్పాటు చేయడం వల్ల అనేక సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ప్రవాసుల కోసం ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విష యమన్నారు. విదేశాలలో ఉన్న తెలంగాణ బిడ్డల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. అందరి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.



# సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న మాజీ మంత్రి

**వనపర్తి,నవంబర్23(జనంసాక్షి):**

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వనపర్తి పట్టణం 15 వ వార్డుకు చెందిన సూరి కుమార్ స్వగృహంలో శనివారం జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. లోక కళ్యాణం కోసం ప్రజలు తరుచుగా వ్రతాలు నోముల్లాంటి పూజలు చేయాలని నిరంజన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అద్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్, కౌన్సిలర్ బండారు కృష్ణ, దానియేలు ,తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వేర్వేరు కేసులలో ఇద్దరు నిందితులు అరెస్టు

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 23 (జనం సాక్షి)**

రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ ఆరు లక్షలు తీసుకున్న పసుల అంకిత అనే మహిళ, జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఆఫీస్ ముందు కారు అద్దాలు పగల కొట్టి 3,60,000 నగదు దొంగతనం చేసిన నెల్లూరు జిల్లా కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన ప్రసంగి అనే వ్యక్తి ,3,10,000 నగదు రికవరీ చేసి వీళ్ళిద్దరిని కూడా రిమాండ్‌కు తరలిస్తున్నట్టు శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ తోట శ్రీనివాసరావు తెలిపారు. దొంగతనం చీటింగ్ కేసులను ఛేదించిన పోలీసులకు ప్రోత్సాహక బహుమతులను జిల్లా ఎస్పీ అందజేశారు. మీడియా సమావేశంలో గద్వాల డీఎస్పీ సత్యనారాయణ, సీఐ టంగుటూరి శ్రీనివాస్, గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్, రూరల్ ఎస్సై శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**చిన్నంబావి నవంబర్ 23 (జనం సాక్షి)**



చిన్నంబావి మండల పరిధిలోని వెలగొండ గ్రామ శివారులో పెబ్బేర్, కొల్లాపూర్ ప్రధాన రహదారి పక్కన గుర్తు తెలియని శవం లభ్యమైన ఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం వెలగొండ గ్రామ శివారులో గుర్తుతెలియని (40) వ్యక్తి రోడ్డు ప్రధాన రహదారి పక్కన పడి చనిపోయాడు. రహదారి వెంబడి వెళ్లే ప్రయాణికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న సీఐ కృష్ణయ్య, వీపనగండ్ల ఎస్సై రాణి, చిన్నంబావి మండల ఏఎస్ఐ రమేష్, పోలీసులు శవాన్ని బయటకు తీసి పరిసరాలను పరిశీలించారు. మృతుడి దగ్గర ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతుడి ఒంటిపై తెల్లని పాయింటు, నీలం కలర్ టీ షర్ట్, ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే పోలీసులు సంప్రదించాలని అన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రమేష్ తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**చేర్యాల నవంబర్ 23 (జనంసాక్షి):**

చేర్యాల మండల కేంద్రానికి చెందిన పొన్నం వెంకటేష్-నందిని వివాహ వేడుకలు మండల కేంద్రంలోని శివ జ్యోతి ఫంక్షన్ హాల్‌లో శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంజె మల్లేశం, వీరన్నపేట తాజా మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సిపిఐ డివిజన్ నాయకులు జంగలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## స్పష్టంగా కనిపిస్తున్న 'అధికారుల పర్యవేక్షణ లోపం'

సంగారెడ్డి, నవంబర్ 23 (జనం సాక్షి) :

సంగారెడ్డి పట్టణంలోని మల్కాపూర్ రాజంపేట రోడ్డు ఇందిరా కాలనీ వద్ద రోడ్డుకు ఇరువైపులా గుంతలు పుడ్చడానికి మట్టి వేసి రోజులు గడుస్తున్నాయి. రోడ్డుపై మట్టి కుప్పలు వేసి రోజులు గడుస్తున్నా పట్టించు కొని అధికారులు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తో ఇబ్బందులు పడుతున్న వాహన దారులు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణం తో సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవవారిస్తున్నాడు. రోడ్డు పై వేసిన మట్టికరణంగా రోడ్డు పై రాకపోకలు చేసే వాహనాలకు ప్రయాణికులకు ఇబ్బందిగా మారి, ప్రమాదం జరిగితే ఎవరిబాధ్యత..? అని స్థానికులు అధికారుల తీరు పై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఉన్నత అధికారులు స్పందించి రాజంపేట రోడ్డుపై వేసిన మట్టిని రోడ్డుకు ఇరువైపులా పూడ్చేలా సంబందించిన అధికారులకు ఆదేశించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

**చారకొండ, నవంబర్ 23 (జనంసాక్షి)**

జూపల్లి గ్రామానికి చెందిన వెల్దండ పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి బాస్కర్ రావు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతమైంది. హైదరాబాద్ కేర్ ఆసుపత్రికి చెందిన వైద్యులు జనరల్ ఫిజిషియన్ డాక్టర్ దక్షాయణి, కార్డియాలజిస్ట్ డాక్టర్ వినోద్, న్యూరో ఫిజిషియన్ డాక్టర్ ఆపాన్లు వైద్యశిబిరంలో పాల్గొని రోగులకు బీపీ, షుగర్, టూడికో, ఈసీజీ ఇతర వైద్య పరిక్షలు చేశారు. పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి బాస్కర్ రావు వైద్య శిబిరాన్ని ప్రారంభించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందును. సేవా భావంతో మెగా



వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. వైద్యశిబిరంలో 1,500ల మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగిందని అన్నారు. అనంతరం రోగులకు అన్నధానం కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్యయాదవ్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ ముస్తఫా ముజ్జు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మండల అధ్యక్షులు జమ్మి కింది బలరాం గౌడ్, ఎదిరే రవిందర్, వెంకటయ్య గౌడ్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు గజ్జె యాదయ్యగౌడ్, మాజీ సర్పంచులు సరేష్ నాయక్, సాయికుమార్, రవిందర్ రెడ్డి, మహేష్, మాజీ ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్ జైపాల్, శ్రీవతిరావు, జేసీబీ వెంకటయ్యగౌడ్, కమలాకర్ రావు, ఆరేళ్ల పర్వతాలుగౌడ్, గ్రామీణ వైద్యులు ప్రతాప్ గౌడ్, హరినాథ్, సీహెచ్ సత్యం, సీహెచ్ శ్రీనివాసులు, పెద్దులు, రాంబాబు, బాలరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి



**మల్దకల్ నవంబర్ 23(జనంసాక్షి)**

మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్,కస్తూరిబా బాలికల విద్యాలయం ,ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను శనివారం జెడ్పి సీఈవో కాంతమ్మ సందర్శించారు.అన్ని పాఠశాలలలో హాస్టల్‌లో రికార్డులను, పరిసరాలను ఉపాధ్యా యుల బోధనను విద్యార్థుల అభ్యాసనను మధ్యాహ్న బోజనమునకు బియ్యమును వంట వస్తువులను, వంటగది శుభ్రతను పరిశీలిం చారు. కేజీబీవీలో స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ హాస్టల్ వార్డెన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుతో పదవ తరగతి విద్యార్థుల యాక్షన్ ప్లాన్ వారి హాజరును పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులందరు నాలుగు నెలలు సమయం వృథా చేయకుండా పాఠశాలలో ఇంటి వద్ద బాగా చదివి,వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న బోజనమును పరిశీలించి విద్యార్థు లతో కలిసి మధ్యాహ్న బోజనము చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. రోజు మెనూ ప్రకారం భోజనం చేయాలనివంట ఏజెన్సీనీ అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆంజనేయ రెడ్డి,మండల పంచాయతీ అధికారి రాజశేఖర్, మండల విద్యాశాఖాధికారి సురేష్ హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

**కల్వకుర్తి రూరల్ నవంబర్ 23 (జనంసాక్షి):**

మాజీ ఐపీఎస్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో బిఆర్ఎస్ నాయకుడు తాళ్ళ సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామ యువకులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వర్కాల దేవయ్య, నర్సింహా, పరుశరాములు, అభినాష్, మబ్బు భాను, మహేష్, అంజి, అజయ్, ఉమేష్ కుమార్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు..

# హలో మాల ఛలో హైదారాబాద్

### సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు కర్ణం రవి కుమార్

**కోహీర్ నవంబర్ 23 (జనం సాక్షి):**

డిసెంబర్ 1వ తేదీన సికింద్రాబాద్ జింఖాన గ్రౌండులో నిర్వహించ తలపెట్టిన హలో మాల ఛలో హైద రాబాద్ మాలల సింహ గర్జన కార్యక్రమాన్ని విజేయవంతం చేయాలని. సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు కర్ణం రవి కుమార్ పేర్కొన్నారు. కోహీర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. మాలల సింహ గర్జన పోస్టరును ఆవిష్కరించారు. మాలలకు అన్యాయం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక వర్గానికి చెందిన ప్రజలకు మేలుచేసేవిదంగా వ్యవహరిస్తున్నా




యి అన్నారు. మాలలు తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఐక్యమత్యంతో ఎదుర్కోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఆకాష్ మాల, జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు దిలీప్ కుమార్, కోహీర్ మండల అధ్యక్షులు జైపాల్, సమతా సైనిక్ దళ్ డివిజన్, ఉపాధ్యక్షులు తుల్జరాం, అధ్యక్షులు శ్రీకాంత్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గణేష్, నవీన్ నాగరాజ్, కిరణ్ కుమార్, శ్రీనివాస్, నరహరి తదితరులు పాల్గొన్నారు.



## ఉమామహేశ్వర దేవస్థానం అన్న సత్రానికి ఐదు క్వింటాళ్ల బియ్యం వితరణ

**అచ్చంపేట నవంబర్24 (జనంసాక్షి)**

మండల పరిధిలోని శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శ్రీ సాయి ఏజన్సీ అచ్చంపేట శివ రామకృష్ణ ధర్మపత్ని సునీత దంపతులు నిత్యాన్నదానానికి 5 క్వింటాలు బియ్యం విరాళం అందించారు. దేవస్థాన కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాసరావు, అర్చకులు ఆలయ సిబ్బంది పవన్, తిరుపతయ్య సతిష్ తదితర్నులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు లైఫ్ కిల్స్ వితౌట్ స్కిల్స్ బుక్స్ పంపిణీ

**కొండపాక, నవంబర్, 23(జనం సాక్షి):**

లైఫ్ కిల్స్ వితౌట్ స్కిల్స్ బుక్స్‌ను మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్ శనివారం విద్యార్థులకు ఉచితంగా అందించారు. మిషన్ కమ్యూనికేషన్ లీడ్ లైఫ్ హ్యాపీలీ సంస్థ ద్వారా కోణం శ్రీకాంత్ 2023లో ప్రారంభించారు. అందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాలలో ఉండే విద్యార్థులకు అందే విధంగా వారి నైపుణ్యం మరింత మెరుగు పడుతుందని బుక్ రుపొందిచబడిందన్నారు. కార్యక్రమంలో మిషన్ కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్లు పెద్దంకుల దేవేందర్ గౌడ్, పంజా రమేష్ యాదవ్‌లున్నారు.



# నాణ్యమైన ఆహారం అందేలా చూడాలి



## సంక్షేమ వసతి గృహాల వార్డెన్‌లతో కలెక్టర్ సమీక్ష

మెదక్ జిల్లా బ్యూరో (జనం సాక్షి):

సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు చేపట్టాలని జిల్లాలో అన్ని సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపల్స్, వార్డెన్స్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల, కేజీబీవీ, రెసిడెన్షియల్, అర్బన్ రెసిడెన్షియల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజింగ్ జరగకుండా, నాణ్యమైన ఆహారం అందించే అంశంపై సంబంధిత, అన్ని సంక్షేమ వసతి గృహాల జిల్లా అధికారులు, హాస్టల్ వార్డెన్స్, ప్రిన్సిపల్స్‌తో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..వసతి గృహాలకు సరఫరా అవుతున్న బియ్యం, సరుకుల నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. ముడి సరుకులు నిలువచేసే స్టోర్ రూమ్‌లో పరిశుభ్రంగా ఉంచాలని, వంట పాత్రలు క్లీనింగ్లో జాగ్రత్తలు తీసుకోవాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రంగా ఉండాలని సబ్బుతో చేతులు కాళ్లు శుభ్రపరచుకోవాలని, నాణ్యమైన సన్న బియ్యం, తాజా కూరగాయలుతో మెనూ సిద్ధం చేయాలన్నారు. భోజనం సిద్ధం చేసి పాఠశాల వసతి గృహాల విద్యార్థులకు అందించేటప్పుడు తప్పనిసరిగా వంటను టేస్ట్ చేయాలని, ఆ విధంగా చేసిన యెడల ఆహార పదార్థాల నాణ్యత రుచులు తెలుస్తాయని, ఏమైనా ఆహారం కల్తీ జరిగిన వెంటనే గుర్తించి విద్యార్థులకు ఆహారం వలన పాయిజన్ జరగకుండా చర్యలు చేపట్టి వచ్చున్నారు. ఏదేని నాణ్యతలో లోపించి విద్యార్థులు ఇబ్బందులు పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అన్ని వసతి గృహాలును మండల ప్రత్యేక అధికారులు, తనిఖీలు నిర్వహించి నివేదికలు సేకరించాలని సూచించారు. అంతకుముందు హైదరాబాదు నుండి ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ ,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ, ఎస్సీ సంక్షేమ అధికారి, శశికళ,బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, మైనారిటీ సంక్షేమ అధికారి జె మాళ్ళనాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ

నాగల్గిద్ద నవంబర్ 23 (జనంసాక్షి)

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా జాగ్రత్తగా నిర్వహించాలని ఎంపిడిఓ మహేశ్వర్ రావ్ సూచించారు. శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై డేటా ఎంట్రీ నిర్వాహణపై డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నిర్వహించిన సర్వే వివరాలను ఎన్యూమరేటర్లు డేటా ఎంట్రీ చేయాలని,డేటా వివరాలను గోప్యంగా ఉంచాలని ఆయన ఆదేశించారు.

# విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

## సబ్ ఇన్స్పెక్టర్ సాయిలు

నాగల్గిద్ద నవంబర్ 23 (జనంసాక్షి)

నాగల్గిద్ద మండల కేంద్రంలోని కరస్ గుత్తి గ్రామంలోని గిరిజన గురుకుల పాఠశాల మరియు కళాశాలలో శనివారం నాగల్గిద్ద ఎస్ఐ సాయిలు ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి సైబర్ క్రైమ్ గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై



యువత, విద్యార్థునులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్‌నెంబర్, సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసులకు,ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బలరాం నాయక్,ఎంపిడిఓ మహేష్, ప్రిన్సిపల్ ఇంద్రజ పాల్గొన్నారు.



# బీజేపీ నాయకుల విజయోత్సవసంబరాలు

చిన్న శంకరంపేట్ నవంబర్ 23 (జనం సాక్షి)

మహారాష్ట్రలో బిజెపి పార్టీ ఘన విజయం సాధించడంతో చిన్న శంకరం పేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వనం నరసింహులు, ఆకుల రాజు, యచాం వెంకన్న మంజుల, బెజగం రాజ్ కుమార్, మధు, శివశంకర్, మేడి స్వామి, ఉపేందర్, మాల యాదగిరి, బిక్య నాయక్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# ధరణి పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి




సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 23 (జనంసాక్షి)

ధరణి మాడ్యూల్స్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి రెవెన్యూ అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లతో ధరణి పెండింగ్ సమస్యలు, ప్రజావాణి, సీఎం ప్రజావాణి, నూతన ఓటరు నమోదు -ఎస్ఎస్ఆర్ 2025, తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ధరణి సమస్యల పరిష్కారం, ప్రజావాణి సమస్యల పరిష్కారం, నూతన ఓటరు నమోదు తదితరు అంశాలలో రెవిన్యూ యాంత్రాగం ప్రధాన భూమిక పోషించాలన్నారు. ధరణి మాడుల్స్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే క్లియర్ చేసేలా రెవెన్యూ అధికారులు కృషి చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్‌లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని మండల తహసీల్దార్లను ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి, జిల్లాలోని ఆర్డీవోలు తహసిల్దార్‌లో పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రదానం

## తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి

## గద్వాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ

రాజోలి, నవంబర్ 23 (జనంసాక్షి) :

ఎర్రవల్లి మండల కేంద్రంలోని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్రస్థాయి ఓపెన్ టు ఆల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గెలుపొందిన విజేతలకు నగదు మరియు ట్రోఫిని అందజేయడానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ మరియు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, గద్వాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ హాజరై బహుమతులు అందజేశారు. అనంతరం వారిని పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ తాలూక యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్, వడ్డేపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణకాంత్, అల్లంపూర్ టౌన్ అధ్యక్షులు నరసింహ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజేష్, రాజోళి మండల యువజన కాంగ్రెస్ నాయకులు ఎల్లప్ప, నవీన్, కార్తీక్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

వెల్దుర్తి నవంబర్ 23 (జనంసాక్షి)

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పెంపొందుతుందని, ప్రతి ఒక్కరూ తన జీవన శైలిలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని శ్రీకృష్ణ అష్టంగ యోగ గురూజీ జగిత్యాలకు చెందిన శ్రీకోటి కలింగరాజు అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత ఆరు రోజుల నుండి సుమారు 40 మందికి ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి యోగాసనాల కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురూజీ శ్రీకోటి కలింగరాజు మాట్లాడుతూ..శారీరక వ్యాయమం చేయాలని ప్రస్తుత తరుణంలో మానసిక ఒత్తిడిని యువత ఎదుర్కో లేకపోవడంతో ధ్యాన్యం యోగాతో మనసును కట్టడి చేసినట్లయితే మంచి మార్గం వైపు పయనించవచ్చన్నారు. నిత్యజీవితంలో యోగ అవసరమని దీంతో ఒత్తిడి లేని శరీరక మానసిక ఆరోగ్యంతో జీవించవచ్చు



అన్నారు. సనాతన ధర్మంలో ఋషుల నుంచి మొదలుకొని యోగ సాధన చేసి సంపూర్ణ జీవితాన్ని కొనసాగించారన్నారు ప్రపంచానికి భరతఖండం ఒక దైవ భూమి లాంటిదని ఆయన అన్నారు ప్రతి ఒక్కరు యోగ సాధన చేసి సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.

## చట్టసభల్లో బీసీలకు 50 శాంతం రిజర్వేషన్లు

### ఈనెల 25న బీసీల సమరభేరి సదస్సు

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కృష్ణ మూర్తి

**కొండాపూర్ నవంబర్ :23 (జనం సాక్షి)**



కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టాలని, పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 25న రవీంద్రభారతి వేదికగా బీసీల సమరభేరి సదస్సు బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించబడుతుంది. సదస్సుకి బీసీ యువత అధిక సంఖ్యలో తరలి రావాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ మూర్తి పిలుపునిచ్చారు.



## వాలీబాల్ సామగ్రినీ అందజేసిన మండల అధికారులు

**కంగ్టి నవంబర్ 23( జనం సాక్షి)**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వాలిబాల్, నెట్ బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య ఎంపీవో సుభాష్ స్థానిక ఎస్సై విజయ్ కుమార్ ప్రధానోపాధ్యాయుడు యశ్వంత్, గణిత ఉపాధ్యాయులు అంబాజి ఉపాధ్యాయుని ఉపాద్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా దృఢంగా తయారవ్వడానికి వాలీబాల్ ఆట ఎంతో దోహదపడుతుందని తెలిపారు అదేవిదంగా క్రీడలతో, క్రమశిక్షణ మానసిక వికాసం పోటీ తత్వము ఇతరులతో సంబంధాలు మరియు టీం వర్క్ లాంటి అంశాలలో అత్యధిక నైపుణ్యం చేకూరే అవకాశం ఉంటుందని తెలియజేయడం జరిగింది.



## రాబోయే ఎన్నికల సందర్భంగా బిజెపిని భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేద్దాం

**మానవపాడు, నవంబర్ 23 (జనం సాక్షి)**

అలంపూర్ నియోజకవర్గంలోని నాలుగు మండలాలు మరియు రెండు టౌన్‌లలో జరగ తలపెట్టిన బిజెపి పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరైన.. జోగులాంబ గద్వాల జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ విద్యాసాగర్ రెడ్డి, వారు బూత్ కమిటీల గురించి పన్నా ప్రముఖుల గురించి క్రియాశీల సభ్యత్వం గురించి వివరంగా తెలిపి, ఈ వివరాలను కే కే రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధ్యక్షుల ద్వారా స్టేట్ పార్టీ ఆఫీసుకు పంపించవలసినదిగా శనివారం తెలియజేశారు. ఈ సమావేశానికి హాజరైన వారు జిల్లా అధికార ప్రతినిధి మరియు గత శాసనసభ ఎన్నికలలో పోటీచేసిన పి రాజగోపాల్,స్టేట్ పార్టీ ఉపాధ్యక్షులు రాజశేఖర్ శర్మ, జిల్లా ఉపాధ్యక్షులు ఏ మధుసూదన్ గౌడ్, స్టేట్ కార్యవర్గ సభ్యులు బలరాం రెడ్డి,జిల్లా అడ్వకేట్ సెల్ అధ్యక్షులు గవ్వల శ్రీనివాస్, స్టేట్ ఓబిసి సెల్ కోఆర్డినేటర్ నాగమల్లయ్య, జోగులాంబ గద్వాల జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేశ్వర్ రెడ్డి, వడ్డేపల్లి మండలాధ్యక్షులు కె నరసింహా, మరియు సహచర బిజెపి కార్యకర్తలు,తది తరులు పాల్గొన్నారు.

# చిన్నారుల మేదస్సు అద్భుతం..!

- అప్పుర పరిచిన విద్యార్థుల విద్య వైజ్ఞానిక ప్రదర్శన
- ఎమ్మెల్యే చింత ప్రభాకర్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి ప్రతినిధి,నవంబర్ 23 (జనం సాక్షి)**

విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో చిన్నారుల మేధస్సు అద్భుతంగా ఉందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి సెయింట్ ఆంథోని ఉన్నత పాఠశాలలో మూడు రోజులపాటు నిర్వహించిన విద్య వైజ్ఞానిక ప్రదర్శన శనివారం ముగిసింది. చివరి రోజు ఎమ్మెల్యే చింత ప్రభాకర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చంద్రశేఖర్ హాజరై ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. సమావేశంలో ముందుగా జిల్లా విద్యాశాఖ అధికారి నివేదిక సమర్పించారు ఈ సంవత్సరం మొత్తంగా 801 ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందని ప్రదర్శనలు తిలకించడానికి మొత్తంగా 3998 మంది విద్యార్థులు 460 మంది ఉపాధ్యాయులు వచ్చారని తెలియజేశారు. ఈ సందర్భంగా







ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జిల్లా అదనపు కలెక్టరేట్ చంద్రశేఖర్, మాట్లాడుతూ విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో చిన్న అల్లుడు నమూనాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. మనము ఉన్నతమైన కలలు కనాలని వాటిని నిజమయ్యే వరకు విశ్రామించవద్దని తెలియచేసారు. ఈ రోజుల్లో అద్భుతమైన మేధస్సుతో ఆవిష్కరణలు చేస్తున్నటువంటి శాస్త్రవేత్తలను కొనియాడారు. జిల్లాలోని ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. అనంతరం గౌరవ అతిథుల చేతుల మీదుగా జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో విజేతలు గా నిలిచిన ఉన్నత పాఠశాలలకు సంబంధించి ఏడు మందికి ప్రథమ మరియు ఏడు మందికి ద్వితీయ బహుమతులు అందజేశారు. ప్రాథమికోన్నత స్థాయిలో 7 మందికి ప్రథమ 7 మందికి ద్వితీయ బహుమతులు అందజేశారు. అదే విధంగా ఉపాధ్యాయ విభాగంలో ఇద్దరికి బహుమతి ప్రధానం చేయబడింది. మూడు రోజుల కార్యక్రమానికి 11 కమిటీలలో పనిచేసిన కన్వీనర్లు ద్రవ కన్వీనర్లు, కమిటీ సభ్యులకు ఎన్‌సిసి విద్యార్థులకు జ్ఞాపికలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యస్. వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి,నోడల్ అధికారి లింభాజీ ,సంగారెడ్డి మండల విద్యాధికారి విద్యాసాగర్, కోహీర్ మండల విద్యాధికారి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ జాకీర్ హుస్సేన్, కో కన్వీనర్ భాస్కర్, స్థానిక సెయింట్ ఆంథోని విద్యాసంస్థల కరస్పాండెంట్ సాల్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రజా కళాకారులను అడ్డుకున్న గ్రామస్తులు

**పుల్కల్ నవంబర్ 23 ( జనం సాక్షి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రమంతటా రహదారులపై, గ్రామాల్లో, పల్లెల్లో ప్రజా పాలన ప్రచార రథాని తిప్పుతూ కళాకారులతో కళా ప్రదర్శన చేయిస్తుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ ప్రజాపాలన



ప్రజా విజయవత్సవాల కళాకారుల వాహనాన్ని సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రంలోని ప్రజలు అడ్డుకున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చకుండానే విజయోత్సవాలు ఏమిటంటు ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ఏకకాలంలో రైతు రుణమాఫీ చేస్తానన్న కాంగ్రెస్ పార్టీ ఎంతమంది రైతులకు రుణమాఫీ చేసిందని అక్కడున్న గ్రామస్తులు ప్రజా పాలన కళాకారులను ప్రశ్నించారు. కళ్యాణ లక్ష్మి, తులం బంగారం, సన్న వడ్ల కు బోనస్, మహిళలకు 2500 రూపాయల పింఛన్ డబ్బులు ఏమయ్యాయి అని నిలదీశారు. ఆగ్రహించిన గ్రామస్తులు ప్రజా పాలన ప్రదర్శన చేస్తున్న కళాకారులను అక్కడి నుండి తిప్పి పంపించారు. చేసేదేమీ లేక కళాకారులు అక్కడి నుండి వెన్ను తిరిగి వెళ్లిపోయారు.

## ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు

### ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి

**అల్లాదుర్గం నవంబర్ 23 (జనంసాక్షి)**



విద్యార్థులు ఇష్టంతో చదువులు అభ్యసిస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్, అల్లాదుర్గంలో ఉన్నత పాఠశాలల్లో శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను ఏకాగ్రత ఓపికతో విని ఇష్టంగా చదువులు కొనసాగిస్తే మంచి ఫలితాలు వస్తాయని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు రాబోయే పరీక్షలపై పలు సూచనలు చేశారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. రాబోయే బోర్డు పరీక్షలకు సంసిద్ధులై ఉండాలని నిర్భయంగా పరీక్షలు రాయాలని సూచించారు. సందర్భంగా పాఠశాలలలో నిర్వహిస్తున్న ఎల్ఐపి, మధ్యాహ్న భోజన పథక రికార్డుల నిర్వహణ గురించి వివరించారు. పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ధనుంజయ, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు జనార్దన్, ఆంజనేయులు, శ్రీకాంత్ రాజరత్నం, రుక్మిణి, క్రాంతి కుమారి, సంతోష్, దుర్గయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## బైకును ఢీ కొట్టిన కారు

### అయ్యప్ప భక్తుడు దుర్మరణం

**మునిపల్లి,నవంబర్ 23(జనం సాక్షి):**

వెనుక నుంచి బైకును కారు ఢీ కొట్టడంతో బైక్ పై వెళ్తున్న అయ్యప్ప భక్తుడు అక్కడికక్కడే మృతి చెందిన దుర్ఘటన మునిపల్లి మండలం కంకోల్ శివారులోని 65వ జాతీయ రహదారి పై జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం..జహీరాబాద్‌కు చెందిన పట్లోళ్ళ శ్రీనివాస్ రెడ్డి (51) అయ్యప్ప దీక్షలో వున్నాడు. శనివారం సాయంత్రం అతని సన్నిహితుడైన నాగిలే ప్రశాంత్‌తో కలిసి సదాశివపేట వైపు వెళ్తున్నారు. కంకోల్‌లోని వొక్సన్ యూనివర్సిటీ వద్ద జహీరాబాద్ వైపు నుంచి అతివేగంగా వస్తున్న కారు శ్రీనివాస్ రెడ్డి బైకును ఢీ కొట్టింది. దీనితో శ్రీనివాస్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రశాంత్‌కు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108వాహనంలో సదాశివపేటలోని ఆసుపత్రికి తరలించారు. కాగా బైకును ఢీ కొట్టిన కారు డ్రైవర్ అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ కంకోల్‌లో రోడ్డు ప్రక్కన వెళ్తున్న రెండు గేదెలను ఢీ కొట్టాడు. కారు అంతారం, చిన్న చెల్మెడ గ్రామాల మధ్య పట్టుబడినట్టు సమాచారం.

# మహారాష్ట్ర ఎన్నికలలో బీజేపీ ఘన విజయం

**పాలమూరు జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బీజేపీ సంబురాలు**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఇంతటి ఘన విజయాన్ని అందించిన మహారాష్ట్ర ప్రజలకు, బిజెపి కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ డబల్ ఇంజన్ సర్కార్ నినాదాన్ని మహారాష్ట్ర ప్రజలు స్వాగతించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, రమేష్, రాములు, జయశ్రీ, ఓబిసి మోర్చ అధ్యక్షులు యాదయ్య, పార్టీ శ్రేణులు సుబ్రమణ్యం, నారాయణయాదవ్, పద్మవేణి, సంపత్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## ఊరూరా..ప్రత్యేక ఓటర్ నమోదు..!

**న్యాల్ కల్, నవంబర్ 23, (జనం సాక్షి) :**

అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసు కోవాలని, అందుకు మండల రెవెన్యూ, పంచాయతీ అధికారులు దృష్టి సారించాలని జిల్లా పాలనాధికారి ఆదేశం మేరకు మండలంలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం తహసిల్దార్ భూపాల్, ఎంపీడీఓ రాజశేఖర్ ల పర్యవేక్షణలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, అంగన్వాడి సిబ్బంది ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటి రోజు మండలంలోని 62 పోలింగ్ కేంద్రాలకు గాను మొదటి రోజు మండలంలోని ఆయా గ్రామాల్లో 37 గురు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకున్నారని తహసిల్దార్ భూపాల్ తెలిపారు. తాటిపల్లి, రుక్మాపూర్, టేకూర్, మిర్జాపూర్ (ఎన్), ముంగి తదితర గ్రామాల్లో తహసిల్దార్ భూపాల్ ఓటర్ నమోదు కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది శ్యామ్ రావు, సాయన్న, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## వైభవంగా వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో లక్ష పుష్పార్చన

**మక్తల్ నవంబర్ 23 (జనంసాక్షి)**

మక్తల్ పట్టణంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పరమ పవిత్రమైన కార్తీకమాసం రోజున బిలకంటి శీలత శ్రీనివాస్ దంపతులచే ఆర్యవైశ్య మహిళలతో వివిధ రకాల పూలతో అమ్మవారికి సామూహిక లక్ష పుష్పార్చన అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలంపల్లి శ్రీదేవి నాగరాజ్ దంపతులచే అమ్మవారికి పల్లకి సేవ, రథోత్సవం వైభవంగా నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ కార్తీక మాసంలో పూజలు వ్రతాలు నోములు భక్తితో దేవుళ్లను కొలవడం వల్ల అత్యంత శక్తిని, ఆరోగ్యాన్ని, పుణ్యాన్ని ఆ భగవంతుడు మనకు కల్పిస్తాడని, మన పూర్వీకులు కూడా ఈ కార్తీకమాసంలో ఎన్నో నోములు వ్రతాలు చేసి భగవంతుని అనుగ్రహం పొందారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్త, మననని వెంకటేష్, భాస్కర్, ఆర్యవైశ్య మహిళా సంఘం సరళ, సుజాత, శిరీష, జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు మీరా బాయి, కొత్త విజయలక్ష్మి, బొరిసెట్టి పద్మ, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన ఉపాధ్యాయుడు

**నారాయణఖేడ్: నవంబర్ 23 (జనం సాక్షి)**

జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న ర్యాలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు యు.వినయ్ కుమార్, సంగారెడ్డి జిల్లాలో 21 ,22 ,23 తేదీల్లో ఉపాధ్యాయుల విభాగానికి చెందిన ప్రదర్శనలో తాను చేసిన గణిత నమూనాలను ప్రదర్శించి సందర్శకులను ఆకట్టుకునేలా వివరించి జిల్లా స్థాయి ప్రథమ స్థానం పొంది, సంగారెడ్డి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగసుజాత, ఉపాధ్యాయ బృందం గ్రామస్థులు అభినందించారు.





## 94% శాతం సమగ్ర కుటుంబ సర్వే పూర్తి

**ఎంపీడీవో శ్రీనివాసరావు**

**వీపనగండ్ల, నవంబర్ 23 (జనం సాక్షి)**

తెలంగాణ ప్రభుత్వం కుల గణన కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే నవంబర్ తొమ్మిదవ తేదీ నుండి ప్రారంభించిన విషయం తెలిసిందే. వీపనగండ్ల మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో 7046 కుటుంబాలకు గాను శనివారం వరకు 6,800 కుటుంబాలకు సర్వే నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే రెండు మూడు రోజులలో పూర్తి చేస్తామని జనం సాక్షి విలేఖరికి తెలిపారు. సర్వే పకడ్బందీగా మా సిబ్బంది నిర్వహిస్తున్నారని తెలిపారు.

## సదర్ సయ్యాట కరపత్రిక ఆవిష్కరణ

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



నారాయణ పేట జిల్లా కేంద్రంలో ఈ నెల 25న నిర్వహించే యాదవుల సదర్ ఉత్సవ కరపత్రాలను శనివారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా యాదవ మహా సభ నాయకులు మా ట్లాడుతు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో మొట్ట మొదటి సారిగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి రాష్ట్ర నాయకులతోపాటు జిల్లా ప్రజా ప్రతినిధులు, పరిపాలనా ధికారులు, పుర ప్రముఖులు హాజరయ్యే ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలు ముఖ్యంగా యాదవ బంధు మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సదర్ ఆహ్వాన కమిటీ అధ్యక్షులు బాలప్ప యాదవ్, కన్వీనర్ రఘువీర్ యాదవ్,యాదవ మహా సభ జిల్లా కన్వీనర్ తిరుపతి యాదవ్ కో- కన్వీనర్లు కృష్ణయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్ కోశాధ్యక్షులు గోపాల్ యాదవ్, ఉప కోశాధ్యక్షులు చెన్నప్ప యాదవ్, రాజేష్ యాదవ్, శశికాంత్ యాదవ్, భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయిలో రాణించాలి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

జిల్లా జట్టులో ఎంపికైన అథ్లెట్లు రాష్ట్ర స్థాయిలో రాణించి పేరు తీసుకు రావాలని నారాయణపేట డివైఎస్ఓ అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో అండర్ 8,10,12 ఏళ్ల అథ్లెటిక్స్ జిల్లా జట్ల ఎంపిక జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఎంపికైన వారు రాష్ట్ర స్థాయిలో రాణించి ఉత్తమ ప్రతిభ కనబరచాలని జిల్లాకు పేరు తీసుకు రావాలని అన్నారు.అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ మాట్లాడుతు ఇక్కడ ఎంపికైన అథ్లెట్లు డిసెంబర్ 1న మంచిర్యాల లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ జట్ల ఎంపికలో 3 వందల మంది అథ్లెట్లు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ కార్యదర్శి నర్సింహులు, పిఈటిలు వెంకటప్ప, రాజేశ్, సాయినాథ్, శ్రీధర్, మౌలానా, వసంత్ రెడ్డి, అక్తర్ పాషా, కృష్ణవేణి, మహేష్, బీరప్ప, సరిత తదితరులు పాల్గొన్నారు.



## చేర్యాల కోర్టు ప్రాంగణాన్ని పరిశీలించిన పీడీజె

**చేర్యాల నవంబర్ 23 (జనంసాక్షి) :**

ఇటీవల చేర్యాల పట్టణానికి ప్రభుత్వం కోర్టు మంజూరు చేయగా శనివారం కోర్ట్ పీడీజె చేర్యాలలోని నూతనంగా ప్రారంభమయే కోర్టు ప్రాంగణాన్ని సందర్శించి పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట చేర్యాల సీఐ శ్రీను, తహసీల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్, చేర్యాల ప్రాంత న్యాయవాదులు ఉన్నారు.



## పట్టభద్రుల జాబితా విడుదల

**చిన్న శంకరంపేట నవంబర్ 23 (జనం సాక్షి)**

ఎమ్మెల్సీ ఎన్నికల గాను పట్టబద్రులు ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకున్నారు. మండలంలోని డిగ్రీ చదివిన, డిప్లమా చదివిన విద్యార్థిని విద్యార్థులు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఓటర్ నమోదు ముగిసిన తరువాత చిన్న శంకరంపేట తహసిల్దార్ అబ్దుల్ మన్నన్, రెవిన్యూఇన్స్పెక్టర్ రాజు సిబ్బంది శనివారం మండల కార్యాలయంలో నోటీసు బోర్డుపై ఓటర్ జాబితా ఉంచారు

## హద్నూర్ ఠాణకు తీరిన సిబ్బంది కొరత..!

39 గ్రామ పంచాయతీలతో ఉమ్మడి మెదక్ జిల్లాలోనే అతిపెద్ద పోలీస్ స్టేషన్ గా ఉన్న ఈ ఠాణలో 29 గురు పోలీస్ సిబ్బందికి గాను కేవలం14 గురు అరకొర పోలీస్ సిబ్బందితో సంవత్సరాల తరబడి నెట్టుకవచ్చారు. తాజాగా 14 గురు పోలీసుల సిబ్బందిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో జహీరాబాద్ గ్రామీణ వలయాధికారి జక్కుల హనుమంతు, ఎస్సై చెల్లా రాజశేఖర్, స్థానిక పోలీసులు, మండల ప్రజానీకం సంతోషం వ్యక్తం చేశారు. సిబ్బంది కొరతను గుర్తించి జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు స్థానిక సీఐ, ఎస్ఐలు నివేదికను సైతం పంపారు. ఎట్టకేలకు14 గురు పోలీసుల నియామకం జరగడంతో సిబ్బంది కొరత తీరింది. త్వరలోనే పోలీస్ కానిస్టేబుళ్లు శ్రీకాంత్, భరత్ గౌడ్, ఆనంద్, సాయి కిరణ్, సాయి కుమార్, ప్రసాద్, అమీర్, సరళ దేవి, మౌనిక, సునీత, రవికుమార్, రేష్మలతో పాటు మరో ఇద్దరు విధుల్లో చేరనున్నారు.

## పైలెట్ ప్రాజెక్టు కింద మెదక్ జిల్లా ఎంపిక

ఇందులో హవేలీ ఘన్పూర్ మండలం లింగ్ సాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే తీరును సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ్ సాన్‌పల్లి గ్రామం, మెదక్ మున్సిపాలిటీలో వార్డ్ నెంబర్-05 ఇందిరమ్మ ఇండ్ల. సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. సర్వే వేగం పెంచాలని, తెలంగాణలో సొంత జాగా ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు తొలిదశలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ నర్సింలు, ఈడియం సందీప్ హవేలీ ఘన్పూర్ ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ సంధ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

వసతి గృహాల్లో ఇన్చార్యులు తప్పక టాయిలెట్స్ వసతి గృహం శుభ్రంగా ఉంచుకోవాలని అదునపు రెవెన్యూ కలెక్టర్ బెన్ షాలం తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కూరగాయలలో ప్రతి విద్యార్థిని ఆరోగ్య పరీక్షలు చేయాలని అదునపు రెవెన్యూ కలెక్టర్ పేర్కొన్నారు. మండలంలో అన్ని పాఠశాలలో,తాసిల్దారు మధ్యాహ్నం భోజనం పథకాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని తెలిపారు. వసతి గృహాలను సకాలంలో బియ్యం రవాణా జరగాలని ఆదేశించారు. ఇటువంటి సర్వే పై మండలంలో అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు రెవిన్యూ కలెక్టర్ శాలిని, తహసిల్దార్ దయాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పద్మ, అరుణ శ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదింటి విద్యా కుసుమానికి 5 ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక

**వనపర్తి బ్యూరో నవంబర్23 (జనంసాక్షి)**



ఒక్కగా నొక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే గగనమైన ఈ పోటీ ప్రపంచంలో ఏకంగా ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించుకున్నాడో పేదింటి కుసుమం. కోడేరు మండలం కదిరేపాడుకు చెందిన పసుపునూరి పార్వతమ్మ, బాలయ్య దంపతుల కుమారుడు నరసింహస్వామి ఒకటి నుంచి ఎనిమిదవ తరగతి వరకు స్వగ్రామం కదిరేపాడులో చదువుకున్నాడు. 9 నుంచి ఇంటర్మీడియట్ వరకు వనపర్తిలో చదివి డిగ్రీ హైదరాబాదులో పూర్తి చేశాడు. ఆ తర్వాత దూరవిద్య ద్వారా రామ్ రెడ్డి కళాశాలలో పిజీ పూర్తి చేసిన అనంతరం ఉద్యోగాలు లేక జీవనోపాధి కోసం లిఫ్ట్ మెకానిక్ గా పని చేస్తూ తన గురువు జాన్ సూచన మేరకు ఈ ఏడాది వెలువడిన గురుకుల ఫలితాలలో టీజీటీ ఇంగ్లీష్, పిజిటి ఇంగ్లీష్, జేఎల్ ఇంగ్లీష్, టీజీటీ సోషల్ స్టడీస్ లలో నాలుగు ఉద్యోగాలు సాధించి ప్రస్తుతం మహాత్మ జ్యోతిరావు పూలే జూనియర్ కళాశాల చిట్యాలలో లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా వెలువడిన టీజీపీఎస్సీ పరీక్షా ఫలితాలలో జూనియర్ లెక్చరర్ (ఇంగ్లీష్) గా ఉద్యోగం సంపాదించాడు. దీంతో ఒకే ఏడాదిలో ఐదు ఉద్యోగాలు సాధించి కదిరేపాడు, పొరుగున ఉన్న మైలారం గ్రామస్తులకు ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా నరసింహస్వామిని రెండు గ్రామాల ప్రజలతోపాటు ఆయన బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# ఒంటి గంటైనా ఒక్కరూ లేరు..!

ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగాల్సిన కేంద్రంలో ఒకరు సైతం హాజరు కానప్పటికిని హాజరు పట్టికలో సైతం ఈ నెల 23, శనివారం హాజరైనట్లు నమోదు చేశారు. ఏకంగా సెలవు రోజైన ఆదివారం సైతం హాజరు పట్టికలో చిన్నారులు హాజరైనట్లు నమోదు చేయడం విశేషం. కేంద్రానికి అనునిత్యం దాదాపు 95 శాతానికి పైగా హాజరవుతున్నట్లు హాజరు పట్టికలో నమోదు చేయడం విశేషం. స్థానిక, మండల స్థాయి పంచాయతీ రాజ్ అధికారుల పర్యవేక్షణ లేమితోనే అంగన్వాడి కేంద్రం అస్తవ్యస్తంగా మారిందని స్థానిక యువత అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంగన్వాడి కేంద్రం నిర్వహణ కార్యకర్త స్వరూప అనునిత్యం బీదర్ నుండి కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. అంగన్వాడి కేంద్రంలో విధులు నిర్వహించిన ఆయా ఇటీవలే పదవి కాలం ముగిసింది.

### అస్తవ్యస్తంగా ఆహార సామాగ్రి..!

పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా ఉండాల్సిన అంగన్వాడి కేంద్రం పారిశుధ్యం లోపించి అస్తవ్యస్తంగా మారింది. సకాలంలో శిశువులు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం, ఆహార పదార్థాలను పూర్తిస్థాయిలో అందించలేక పోవడంతో వివిధ రకాల ఆహార పదార్థాలు పేరుకుపోయాయి. చిన్నారులు కేంద్రానికి అనునిత్యం వచ్చేలా ఆకర్షించేందుకు సమకూర్చిన ఆట, పాట పరికరాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి.

### జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీలలో నిర్లక్ష్యం

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామా, పట్టణాలలో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలలో నిర్వహణ నిర్లక్ష్యం కొట్టినట్టు కనిపిస్తోంది. జిల్లాలోని మునిపల్లి , సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్, కొండాపూర్, కోహిర్, ఝరాసంగం, అందోల్, వట్పల్లి పుల్కల్, కంగ్టి, నాగిల్ గిద్ద, సదశివాపేట తదితర మండలాలలోని కొన్ని గ్రామాలలో అంగన్వాడి కేంద్రాల పరిస్థితి అధ్వానంగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. సంగారెడ్డి సండే కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలోని కార్యకర్త చిన్నపిల్లల ఇంజెక్షన్ కోసం వెళ్లిన తల్లులతో నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నట్టు పిల్లల తల్లులు ఆరోపిస్తున్నారు. గంటల తరబడి ఇంజక్షన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నట్లు చెబుతున్నారు. కొంతమందికి ఈరోజు ఇంజక్షన్ వెయ్యం మళ్లీ వారం రావాలని కరాకండిగా చెబుతున్నట్లు ఆరోపిస్తున్నారు. చిన్నారులకు పౌష్టి ఆహారం అందించడంలో కూడా నిర్లక్ష్యం చేస్తున్నట్టు సమాచారం. అంగన్వాడి పిల్లల సంఖ్య కూడా ఇష్టానుసారంగా రిజిస్టర్లలో నమోదు చేస్తున్నట్లు సమాచారం. అంగన్వాడి సూపర్వైజర్ల పర్యవేక్షణ లేకపోవడంతో అంగన్వాడి కేంద్రాలను ఇష్టానుసారంగా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.

### "జనం సాక్షి" వివరణతో.."అంగన్వాడి కార్యకర్తకు షోకాస్ నోటీసు జారి"..!

ఒంటి గంటైనా ఒక్కరూ లేరు"..! హుస్సేన్ నగర్ అంగన్వాడి కేంద్రం నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని, కేంద్రంలో ఒక్కరు సైతం హాజరు కాకపోయినా హాజరైనట్టు నమోదు చేశారని.."జనం సాక్షి"జహీరాబాద్ సిడిపిఓ అంజమ్మ, న్యాల్ కల్ మండల సూపర్వైజర్ అనిత లకు వివరణ కోరగా.. వెను వెంటనే స్పందించిన సిడిపిఓ, సూపర్వైజర్ లు శనివారం మధ్యాహ్నం నేరుగా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రం నిర్వహణ మరి అస్తవ్యస్తంగా మారడంతో అంగన్వాడి కార్యకర్త స్వరూపకు శోకాస్ నోటీస్ ను జారీ చేసినట్లు సిడిపిఓ అంజమ్మ "జనం సాక్షి"కి వివరించారు. 3 రోజుల్లో వివరణ ఇవ్వాలని కార్యకర్తకు ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణపై కార్యకర్తలు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బాల్య వివాహం చేసిన వారెవరైనా నేరస్థులే

### బాల్యవివాహ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
### మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ

**వనపర్తి టౌన్, నవంబర్ 23 (జనం సాక్షి)**



బాల్య వివాహాల వల్ల బాలికలు విద్యావకాశాలు కోల్పోవడం, ఆరోగ్య పరమైన సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, సామాజిక అసమానతలు లాంటి తీవ్ర పరిణామాలు చోటు చేసుకుంటాయని బాల్య వివాహం చేసిన వారెవరైనా నేరస్థులేనని మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం అధ్వర్యంలో శనివారం వనపర్తి పట్టణంలోని తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ పాఠశాల బాలికలకు సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాలు అనేది దేశంలో ఒక పెద్ద సమస్య మారిందని, బాల్య వివాహాల వలన పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయనీ అన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికుల వలన బాలబాలికలు తమ చదువుకు దూరం అవుతున్నారని తెలిపారు. 18 సం నిండిన తర్వాత వివాహం చేసుకోవాలనీ, అలా లేని పక్షంలో బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం చట్టరీత్యా చర్య శిక్షకు గురవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక కేంద్రం స్పెషలిటీ ఫైనాన్షియల్ లిట్రేసీ సుమ, పోలీస్ షీ టీం ఎస్సై, భరోసా కేంద్రం సభ్యులు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



**మక్తల్ నవంబర్ 23 (జనంసాక్షి)**

మక్తల్ నియోజకవర్గంలోని వసతి గృహాలను శనివారం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మక్తల్ పట్టణంలోని యల్లమ్మ కుంట బీసీ బాలుర వసతి గృహం, అలాగే మక్తల్, మాగనూర్ ఎస్సి బాలికల వసతి గృహాలతో పాటు కృష్ణ మండలం హిందూపూర్, మాగనూర్ కేజీబీవి పాఠశాలను అదనపు కలెక్టర్ సందర్శించి అల్పాహారం, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయా వసతి గృహాల పరిసరాలను, వంట గదు లను, మెనూ, బియ్యాన్ని, నిత్యావసర సరుకుల నాణ్యతను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ఆహారంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల స్టడీని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మాగనూర్, క్రిష్ణా తహసిల్దార్లు, రెవిన్యూ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారుల ఎంపికలో దళారులుగా వ్యవహరిస్తే క్రిమినల్ చర్యలు

### ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ ఆర్సీ 23(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారుల ఎంపికలో లబ్ధిదారుల నుండి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకొని కటకటాల పాలు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి హెచ్చరించారు. శనివారం నియోజకవర్గంలోని బిజినపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులతో పాటు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొంతమంది లబ్ధిదారుల ఎంపిక చేపిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బిజినపల్లి మండలానికి 2 కోట్ల 80 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 4వ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు జే శ్రీనివాస్ రెడ్డి

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో నవంబర్ 23(జనంసాక్షి):**

తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని శనివారం నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా కో-ఆపరేటివ్ భవనంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా 4వ సారి ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మార్చాలా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటరమణ, కోశాధికారిగా వట్టెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా భాస్కర్ రెడ్డి, జి కృష్ణమూర్తి లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం



నాయకులు చంద్ర ప్రకాష్, సర్దార్, గిరిధర్, తుకారాములు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా 4వ సారి ఏకగ్రీవంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన జే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించేందుకు జిల్లాలోని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. వెంటనే ప్రమోషన్ ద్వారా ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని జిల్లాలకు రెగ్యులర్ డిఈవోల తోపాటు డిప్యూటీడీవోలు, ఎంఈఓలను నియమించి, ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణాలను బలోపేతం చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించేందుకు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను మధ్యాహ్న భోజన బాధ్యతల నుంచి మినహాయించాలన్నారు. పురుగులు లేకుండా మధ్యాహ్న భోజన బియ్యాన్ని సరఫరా చేసే విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్టియు రాష్ట్ర అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, చంద్రుడు, బాలు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ మూర్తి, బాలకిషన్, లత, రఘునందన్, భాస్కరరావు, జిల్లాలోని 80 పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అదానీ లంచాలపై నాన్చుడు ధోరణి ఎందుకు..?




## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ

**నాగర్ కర్నూల్, ఆర్సీ, నవంబర్ 23(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గౌతం అదానీ ముడుపుల వ్యవహారంపై ప్రభుత్వ విచారణ సంస్థలు ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. డైరెక్టరేట్ ఆఫ్ ఎన్ఫోర్స్‌మెంట్ (ఈడీ), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ), సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఈ), బీఎస్ఈలు ఈ అంశంపై మౌనంగా ఎందుకు ఉన్నాయి. ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు, బీజేపీయేతర ప్రభుత్వాల్లోని వ్యక్తులపై రూ.100 కోట్ల మోసం ఆరోపణలు వస్తేనే అడ్డగోలు విచారణలు చేపట్టే ఈ ఏజెన్సీలు అదానీ వేల కోట్ల లంచాలు ఇచ్చారని స్పష్టమవుతోన్న నిశ్శబ్దంగా ఉండటం గమనార్హం. ప్రధానీ మోడీకి అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన అదానీకి మోడీనే పరోక్షంగా రక్షణ కల్పిస్తున్నారని లేకపోతే ఆయనను ఎందుకు అరెస్టు చేయడం లేదని మోడీకి నిజాయితీ ఉంటే ఆదానిని అరెస్టు చేసి విచారణ జరిపించి ఆయన నిజాయితీని నిరూపించుకోవాలని ప్రతిపక్ష పార్టీ నాయకులను అరెస్టు చేయడంలో చూపిన శ్రద్ధ మోడీకి ఆదాని మోసాలపై లేదని అన్నారు. తాజా మోసంపైనా ఆయా సంస్థలు కూడా రక్షణ కల్పిస్తున్నాయనీ ఆయన విమర్శించాడు. అదానీ గ్రూపు లంచాల వ్యవహారంపై సెబీ ఎప్పటిలాగే నాన్చుడు దోరణీని అవలంభించే పనిలో ఉందని తెలుస్తోంది. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చినటువంటి అన్ని వాగ్దానాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు హెచ్ ఆనంద్ జి, కేశవులు గౌడ్, వార్ల వెంకటయ్య, చంద్రమౌళి, యేసయ్య,బోల్లెద్దుల శ్రీను, కృష్ణాజి, లక్ష్మీపతి, శివశంకర్, శంకర్ గౌడ్, మర్యాద వెంకటయ్య,ప్రేమ్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి



### బీజేపీ రాష్ట్ర నేత పురుషోత్తం రెడ్డి

**వనపర్తి బ్యూరో నవంబర్ 23 (జనంసాక్షి)**

కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ రాష్ట్ర నేత పురుషోత్తం రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట దగ్గర తెలంగాణ రాష్ట్రంలో గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష కార్యక్ర కార్యక్రమానికి బిజెపి పార్టీ తరుపున మద్దతు ప్రకటించారు. వికలాంగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు మొదలుపెట్టిన రిలే నిరాహార దీక్షలకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి భారతీయ జనతా పార్టీ తరపున మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ మొదలుపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి వనపర్తి మండల అధ్యక్షులు సంద వెంకటేష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్ పాల్గొన్నారు.



## ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిని సన్మానించిన గోపాలం

**మక్తల్ నవంబర్ 23 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఈనెల 21న జరిగిన ఒలంపిక్ అసోసియేషన్ భవన్ లో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన పి మల్లారెడ్డిని నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం, భరత్, మరాటి అశోక్, రాజేష్, సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పి. మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గల మారుమూల గ్రామాలకు క్రీడలను విస్తరింప చేయడానికి కృషి చేస్తానని అలాగే క్రీడా రంగానికి, క్రీడాకారులకు అన్ని రకాలుగా అందుబాటులో ఉండి క్రీడల అభివృద్ధి కొరకు రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ తరపున కృషి చేస్తానని తెలిపారు. నారాయణపేట జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ విధిగా ఓటు నమోదు చేసుకోవాలి

### ఎన్నికల కమీషన్ డిప్యూటీ సీఈఓ శ్రీహరి సింగ్

**కల్వకుర్తి రూరల్ నవంబర్ 23(జనంసాక్షి):**

18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఎన్నికల కమీషన్ డిప్యూటీ సీఈఓ శ్రీహరి సింగ్ పేర్కొన్నారు. కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ క్యాంపెనింగ్ డే కార్యక్రమ సందర్శనకు శనివారం కల్వకుర్తి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయానికి విచ్చేసిన ఎన్నికల డిప్యూటీ కమీషన్ సీఈఓ శ్రీహరి సింగ్ ను స్థానిక ఆర్డీఓ శ్రీనివాసులు పుష్పగుచ్చంతో ఇచ్చి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ సహాయ ఎన్నికల అధికారులతో పాటు (తహసీల్దార్)లకు ఓటర్ల నమోదులో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమీషన్ డిప్యూటీ సీఈఓ వెంట ఆర్డీఓ శ్రీనివాసులు, తహశీల్దార్, ఇబ్రహీం,మున్సిపల్ కమీషనర్ షేక్ మహమూద్, సిబ్బంది తదితరులున్నారు.

## కామ్రేడ్ పురుషోత్తంకు గ్రామస్తుల ఘన నివాళి

**అయిజ నవంబర్ 23 (జనం సాక్షి)**



కామ్రేడ్ పురుషోత్తం 24వ వర్ధంతి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని చిన్న తాండ్ర పాడు గ్రామంలో పురుషోత్తం స్మారక స్థూపం దగ్గర ఆయనకు గ్రామస్తులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సుందర్ రాజా రావు, సుధాకర్ గౌడు, సత్యన్న, మహేష్, ప్రకాష్, నాగన్న నాయుడు, రంగన్న, సీతరాముడు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## సర్వే వివరాలను తప్పులు లేకుండా ఆన్ లైన్ నమోదు చేయాలి

### ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్

**చారకొండ, నవంబర్ 23 (జనం సాక్షి)**



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివాలరాలను ఆన్ లైన్ నమోదు చేస్తున్నట్లు ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆన్ లైన్ నమోదు చేస్తున్న సర్వే వివరాలను ఎంపిడివో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్యూమరేటర్లు నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందిగా ఆన్ లైన్ నమోదు చేయాలని ఆపరేటర్లకు సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం బాలచందర్, ఎస్ఆర్ఆజీఎస్ ఈసీ రవి, ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా సయ్యద్ మసూద్

**కల్వకుర్తి రూరల్ నవంబర్ 23(జనంసాక్షి):**



కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలిలో డైరెక్టర్ గా కల్వకుర్తి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు సయ్యద్ మసూద్ ప్రభుత్వ ఆదేశానుసారం నియమితులయ్యారు. నూతన కల్వకుర్తి మార్కెట్ కమిటీ పాలక మండలిలో డైరెక్టర్‌గా తన నియామకానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్,లతో పాటు పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్‌లకు శనివారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను వమ్ము చేయకుండా రైతుల సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.